# నీతిమంతుడు

నీతిమంతుడు కావడం ఎంత కష్టమో, నీతిని నిలబెట్టుకోవడము కూడా అంత కష్టము. అయితే, నీతిని ఏ పరిస్థితిలోనూ వదలలేను అనే పట్టుదల హర్షించదగ్గదే అయినా, ఒక్కొక్కమాటు నీతిని తప్పి అవినీతిపాలు కావడం హర్షించబడుతుంది, నీతి మంతుల చేతే! అసలు. అవినీతిని ఎక్కువగా ఆదరించే జనం హెచ్చుగా ఉన్నప్పుడు, నీతి పరుల సంఖ్య కనపడనంత స్వల్పంగానూ, నీతి పరులకు ఆదరం మాట అటుంచి, అవహేళనపాల అయ్యేటట్లుగాను, ఉండడం తరచు సంభవమే!

అమాయకులలోను, అక్షరజ్ఞానం లేని వారిలోను, స్త్రీలలోనూ, హెచ్చుగా నీతి నియమాలు కనపడతాయని వాదించేవారు కామాక్షమ్మగార్ని ఉదాహరణగా తీసుకోవచ్చు. ఈమూడు లక్షణాలు ఆమెకు ఉన్నాయి. ఆమె అమాయకురాలు. చదువు లేదు. ఆమె వితంతువు కూడా! ఆమెకు ఏ తాపత్రయమూ లేదు. స్కూలు ఫయినల్ కు పరీక్షకు వెళ్ళిన కొడుకు కామేశం తాపత్రయం తప్పితే!

కామేశాన్ని, ఎలాగయినా పైకి తీసుకురావాలనే పట్టుదల ఆమెలో ఉన్నది. అందుకే ఆమె బ్రతుకుతుంట, అని అక్కడక్కడ, అప్పుడప్పుడు అంటుంది. కామేశం తెలివిలోను, బుద్ధిమంతతనంలోనూ ఆమెకు నమ్మకమున్నది. అయితే, మగవాని తోటు అయిన కాపరంలా ఉండదు కామాక్షమ్మ ఇంటితీరు. ఆమె ఇంటిని చక్కగా నిర్వహిస్తుంది. కామేశం కూడా అల్లరి చిల్లరి వాడు కాదు, తల్లిమాట మీరడు, పెద్దల ఎడల కి పిన్నల ఎడ అభిమానం చూపే ఆదర్శ బాలుడు. అందుకే కామాక్షమ్మ నిక్షేపంగా నిశ్చింతగా ఉండగలుగుతోంది.

"పరీక్షలు బాగా వ్రాశావా నాన్నా!" అన్న తల్లి ప్రశ్నకు కామేశం సమాధానం ఇవ్వకపోతే ఆమె బాధపడింది. బెంగపెట్టుకొంది. మరునిముషంలో ఆమె బాధను పోగొట్టుకొంది. కర్తవ్యాన్ని పాటించాలనుకొంది. కావలసింది అవుతుందనుకొంది. "పోనీ మరోక ఏడు" అంది.

ఈమాట కామేశానికి కొరడా దెబ్బలా తగిలింది. అలా వీల్లేదు అనుకొన్నాడు. తను పరీక్ష ప్యాసుకావాలె! అయితే...తను ఇంగ్లీషుపరీక్ష తగలబెట్టాడు. రావలసిన మార్కులురావు. కామేశానికి ప్యాసుఅంటే మహాపట్టుదల. పరీక్షపోవడం హీనంగా భావిస్తాడు. పరీక్ష తప్పినకుర్రాడు జులాయి కుర్రాడు, అవకతవకవాడు అనుకుంటాడు. కామాక్షమ్మకు కూడా ఇదే భావన ఉంది.

కామేశం రెండురోజులు జ్వరంతో లంఖణాలుచేశాడు. మామూలు జ్వరం లక్షణం లేదు. రాత్రింబగళ్లు అస్తమానమూ పరీక్ష సంగతే...పరీక్షపోయినట్లు బాధ పడతాడు.

"అదికాదు నాన్నా! నువ్వు అలా బాధ పడకూడదు. పరీక్షపోవడం తప్పిదం కాదు అందరూ ప్యాసవుతే పరీక్ష లెందుకురా అబ్బాయి! నువ్వు ఈవిషయం మనసులో పెట్టుకోకు" అని హితవుగరిపింది.

**"సీతాదేవి"**

కామేశానికి తల్లిమాటలు రుచించలేదు. పైగా బాధకలిగింది. "పరీక్ష ప్యాసవుతే అమలాపురం కాలేజీలో చేరదామనుకున్నానే అమ్మా!" అని బావురుమన్నాడు. ఆమెకు కూడా దుఃఖం పొంగుకొచ్చింది. నిజంగా, కామేశం బాధపడుతున్నాడంటే తప్పేమీ లేదనుకుంది. కామేశం ఎలా చదివింది తనకు తెలుసు. తనధర్మాన్ని తను నిర్వహించినపుడు తనకెందుకు ఈశిక్ష!

"అవునులే నాన్నా! అన్నీ మనం అనుకున్నట్లు జరుగుతాయా! భగవంతుని నిర్ణయం జరిగి తీరుతుంది తండ్రీ!" అంది తల్లి. తల్లి ఎన్ని చెప్పినా కామేశం బాధపడ్డం మానలేదు.

"రాము నాన్న ఫిరంగిపురం వెడతాట్ట!" అన్నాడు ఉన్నట్లుండి కామేశం. ఆమెకు అర్థం కాలేదు ఎందుకంటున్నాడో...

"ఎందుకు...?"

"వాడికి ఇంగ్లీషు అనుమానంగా ఉందిట. వాళ్ళనాన్నని ఫిరంగిపురంపంపిస్తున్నాట్ట!"

"ఫిరంగిపురం ఎందుకు?"

"నీకేమీ అర్థంకాదు. మార్కులకి. మా ఇంగ్లీషు పేపరు అక్కడకు వెళ్ళింది." కామాక్షమ్మ అర్థం చేసుకోగలిగింది కామేశం ఎందుకు కుమిలిపోతున్నాడో! కామేశానికి కూడా తండ్రి ఉంటే! అని అనుకోసాగింది. మార్కులు వేయించుకొని ప్యాసుకావడం తప్పుదారి అయినా, ఆ తప్పును మాతృభావం పూర్తిగా కప్పి పుచ్చింది! తండ్రి లేడనే లోటు ఇంతవరకూ కామేశం ఎరగడు. అందుకు కొంత కారణం కామేశం బుద్ధిమంతతనంకూడా! కామేశం బుద్ధిమంతుడైనా అభిమానవంతుడు. తను ఎంత చెప్పినా, కొడుకు బెంగపెట్టుకోవడం మానడు. పిల్లవాడికోసం తను ఏపనైనా చేసి తీరాలి. నిశ్చయం చేసుకొంది నిబ్బరంగా అంది...

"నేనూ వెడతాను ఫిరంగిపురం. ఆపంతులు పేరు చెప్పు."

"నువ్వా?" ఎప్పుడూ అంత ఆశ్చర్యపోలేదు కామేశం. ఈమాట తల్లేనా అంట అన్న అనుమానం అతనికి కలగకపోలేదు. తల్లికి ఇంత ధైర్యం ఉందా? అనుకోసాగాడు. "నువ్వా" అన్నమాటను తిరిగి తిరిగి రట్టించాడు.

"అవును నాన్నా! నేనే వెడతాను. పంతులు పేరు చెప్పు. ఒక్కగాని ఒక్క కొడుకువి నువ్వే నాకు అన్నీ! నువ్వు ఇలా బాధపడి బెంగపెట్టుకుంటూంటే నేను చూడలేను. ఆ పంతుల్ని ప్రాధేయపడతాను. కోరతాను. కాళ్ళు పట్టుకుంటాను. ఏమైనా చేస్తాను. నీకోసం, నీబాగుకోసం, అభిమానం, ఆత్మ, అన్నీ అమ్ముకుంటాను."

కామేశం తల్లిని ఇంత దూరానికి తీసుకురావడం నిజంగా ఇష్టం లేకపోయినా, తను ప్యాసు కావాలనేకాంక్ష ఆబాధను పైకి రానివ్వలేదు. పంతులు పేరు చెప్పి పంపించాడు.

ఫిరంగిపురం చేరుకొంది కామాక్షమ్మ. పేరి శాస్త్రిగారి ఇల్లు వాకబు చేసి కనుక్కొంది. వీధి అరుగు మెట్ల మీద పడక కుర్చీలో కూర్చున్నారు ఆయన. బండి దిగిన కామాక్షమ్మను చూసి ఆయన ఒక్కమాటు నిర్ఘాంతపోయారు. ఆయన్ని ఎగా దిగా చూసింది. ఆయన సౌమ్యంగా కనపడాడు కామాక్షమ్మకు. తను వచ్చిన పని అవుతుందనుకొంది. ఆయనే లోపలకు పంపించారు. "రండమ్మా!" అంటూ! పేరిశాస్త్రి భార్య ఆమెను లోపలికి తీసుకువెళ్ళి కాళ్లు కడుక్కోడానికి నీళ్ళు అది ఇచ్చింది. ఆయన సంసారం కొద్దిగా పెద్దదే! చుట్టంలా చూ

ముంటే, కామాక్షమ్మ కొద్దిగా అనుమానించింది...పీట మీద కూర్చుంటూ, "అమ్మా, మీ ఆయనపేరు పేరిశాస్త్రి కదూ!" అంది. ఏకవచనంతో, తన పెద్దతనాన్ని చూపించుకోవడమే కాక, ఆప్యాయత కనబరుస్తూ, వారిని కూడా తన ఎడ అప్యాయత చూపించమన్నట్లుంది.

పేరిశాస్త్రిభార్య ఒక్క క్షణం అదోలా చూసింది. ఆమాటలు కొత్తమనిషిని చూచి వచ్చున్నాయి. ఆవిడ అంది. 'అవును పిన్నిగారూ...'

"అవును అమ్మాయీ! ఊరికే నే అడిగాను. స్కూలుకు దగ్గిరేలా వుంది ఇల్లు" అంది. పేరిశాస్త్రి పంతులయిందీ కానిదీ, తను కావలసిన చోటుకు వచ్చానా, లేదా, అని తెలుసుకోవడానికి.

'ఆ...ఎంతదూరంగాని...దగ్గరే...' అని నవ్వింది. ఆవిడ అనుమానాలు ఆవిడలోనే వున్నాయి. కామాక్షమ్మ అనుమానాలు తెలివిగా తీర్చుకుంటోంది. ఆవిడ ఇచ్చిన కాఫీగ్లాసు అందుకుంటూ,

"ఈపిల్ల ఇలా వుందేమిటి?"

"ఏమోనండి...ఏక చిక్కిపోతోంది..."

"తల్లిపాలు వున్నాయా?"

"ఆ" అని సిగ్గుపడింది. కామాక్షమ్మ ఆమెకు చాలాదగ్గరగా వస్తోందిమాటల్లో. ప్రక్కనే నుంచున్న పద్నాలుగేళ్ల కుర్రాణ్ణి చూస్తూ "వీడే పెద్దాడనుకుంటాను" అంది.

"ఆ వీడే పెద్దకుర్రాడు. మొన్నే స్కూలుఫయినల్ పరీక్ష వ్రాసవచ్చాడు" అంది ఆమె.

"అదృష్టవంతురాలవమ్మా! తగిన భర్త, బుద్ధిమంతులయిన పిల్లలు. ఇంక కావలసిందేమిటి" అంది నిజంగా మురిసిపోతూ.

ఆమెకూడా కామాక్షమ్మ మాటలకు సంబరపడింది. భర్తకు కాఫీ గాసు తెచ్చి ఇచ్చింది ఆమె. ఆయనకూ తెలియదు, ఆమెకూ తెలియదు ఈవిడెవరో!

"ఎవరట?" అన్నాడు ఆయన.

"మరిచిపోయిండి...మీకూ తెలియదూ!" అని విస్తుపోయింది ఆమె.

"సరే...పొరపాటున...ఒక ఇంటికి రాబోయి..."

"మనింటికే...పొరపాటు కాదు. శుభ్రంగా మీ పేరు చెప్పిందే."

"చిత్రంగా ఉందే. నేను చూడని చుట్టమా!"

ఆయన కాఫీతాగి వంటింట్లోకి వచ్చారు. కామాక్షమ్మగారు అరటికాయ చెక్కు తీస్తున్నది. ఆయన మరొక్కమాటు విస్తుపోయాడు!

"అదేమిటే...ఆవిడకు పని అప్పచెప్పావా!" అని భార్యను మందలించబోయాడు.

"నేనేంచేయను!" అంది భార్య.

"తప్పులేదు నాయనా! నీవురిత్య నాకు కావలసిన ముఖ్యులు ఆప్తులు ఎవ్వరూ లేరు" అని కళ్ళనీళ్లు పెట్టుకోబోయింది.

పేరిశాస్త్రి మాట్లాడలేదు. ఆమె తప్పక దగర చుట్టమే అనుకున్నాడు. ఆయన వీధి మొల్లాకు వెళ్ళిపోయాడు.

"ఎసరు మరిగింది... బియ్యం కడిగి పట్రా అమ్మాయి." అంది కామాక్షమ్మగారు. ఆమె గిన్నె పుచ్చుకొని బియ్యం కొలిచి పట్టడానికి వెళ్లింది.

"నాకుకూడా బియ్యం పోసేవు గనక. నేను పదకొండు గంటల బండికి వెళ్ళిపోతున్నానమ్మా! కాఫీ ఇచ్చావుగా చాలు. ఈ మాయదారి కాఫీ నాకు అలవాటయ్యింది."

ఆమె మరీ విస్తుపోయింది. "అదేమిటి పిన్నిగారూ. నాలుగురోజులుండి వెళ్ళండి," అంది.

"వెర్రితల్లి! చుట్టమనుకుంటున్నావా అమ్మా! తెల్లోనూ ఇలానే చెప్పారు. చుట్టంకంటే ఎక్కువే మీరు."

"ఎవరయినా అయివుండొచ్చు. నాకికేముంది భాగ్యం. ఏదోయ పిన్నిగారూ!"

"అన్నీ చెప్తానమ్మా నీకు. నీకు కాక ఎవరికి చెప్పను? నా అదృష్టంకొద్దీ, నిన్ను చూడగానే మంచిదానివి అనుకున్నాను. ఆడది, ఆడదాని బాధను అర్థం చేసుకో గలదు. నాకూ పిల్లవాడు ఒకడున్నాడమ్మా! మీ గోపాలంలాగే స్కూలుఫయినల్ పరీక్షకు వెళ్ళాడు. ఒక్కగానొక్క కొడుకు. వాడిమీద ఆశపెట్టుకు బ్రతుకుతున్నాను. రెండురోజుల్నించి లంఘనాలు.




రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.

# ★ నీతిమంతుడు ★

ఇంగ్లీషు పేపరు తగలపెట్టాడు. తగలబెట్టినా నాకు బెంగలేదు. ఆ పేపరు కాకపోతే మరో పేపరు. ఈ బెంగతో నా కేమయిపోతాడోనని బెంగ. వాడికోసం, ఆడదాన్ని ఆడదానిలా ఉండక తెగించివచ్చాను. నన్ను అసహ్యించుకుంటావుకదూ!" కామాక్షమ్మగారి కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

"అహా! అలా అనకండి!" అంది ఆమె బాధగా.

"నాకు తెలుసమ్మా. నే చెప్పితే కాదనరు. ఆ మొండి ఆశతో నే ఇంత దూరం పరిగెత్తుకు వచ్చాను. ఇవి చేతులు కావు... చిన్నదానివయినా!"

"తప్పు పిన్నిగారూ! తప్పు. నేను ఆయనతో చెప్తాను ముందు భోజనం చేసి..."

"కాదు అమ్మాయీ! మళ్ళీమాటు తప్పక ఉంటాను. మరోమాటు తప్పక వస్తాను. అప్పుడు ఉంటాను. నేను వెళ్ళాలి. వాడిని ఒక్కణ్ణి వదలివచ్చాను. జ్వరంతో ఉన్నాడు."

ఆమె భర్తతో మాట్లాడానికి వెళ్ళింది. ఆమె భర్తతో చెప్పింది. భర్త విన్నాడు. కామాక్షమ్మను పిలవమన్నాడు. కామాక్షమ్మ వచ్చింది.

"చూడండమ్మా! మిమ్మల్ని చూస్తే నేను నిజంగా బాధపడుతున్నాను. కాని నా చేతిలో ఏం లేదు." అన్నాడు పేరిశాస్త్రి.

"కాదు నాయనా! నువ్వు నా కొడుకు వంటివాడివి. నిన్ను ప్రార్థిస్తున్నాను. నువ్వు నమ్మవేమో... నేను ఎవరిని కోరలేదు. కొడుకుకోసం. కొడుకుమీద మమకారం ఆడవారికి తెలుస్తుంది."

"అలా అంటే ఎలా?"

"వాడు జ్వరంలో, బెంగతో, మంచం మీద వెక్కి వెక్కి ఏడుస్తుంటే, బాధతో కుమిలిపోతుంటే ఏ కన్నతల్లి చూడగలదు నాయనా? అందుకే పరిగెత్తుకొచ్చాను. మీ గోపాలుడనుకో నాయనా! ఇతరులను అవినీతి పాలుచేయడం అంత మరొక పాపం ఉండదు నాయనా! ఆ పాపం అంతా నాదే..."

పేరిశాస్త్రి నీతి తప్పనివాడు. ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తాడు. అతనిలో సంఘర్షణ బయలుదేరింది. ధర్మ నిర్వహణ, మానవత్వం రెండూ పోరాడుతున్నాయి. అతడు కూడా మానవుడు. ఎదుటివాడు గిలగిల లాడుతోంటే, తనుకూడా, అతను గిలగిల లాడుతున్నాడని బాధపడడం మానవుని లక్షణం. ధర్మనిర్వహణ మానవత్వాన్ని కర్కశంగా నెట్టుతుంది. ధర్మనిర్వహణకు భారీ ఎత్తున ఆత్మస్థైర్యం కావాలి. ధర్మాన్ని ఏమైనా నిర్వహించదలిస్తే, ఆమె చెప్పిందే కనక నిజమే అయితే, ఆ కుర్రాడే కనక నిజంగా బాధపడి బెంగతో ఉంటే, దురదృష్టం అతన్ని వెన్నంటి కబళిస్తే, అతడు, చేసినది ఘోరమైన తప్పిదం కాదు. కాకపోయినా, అతనిలోని మానవ సహజమైన కారుణ్యం, జాలి, ఉవ్వెత్తుగా లేచి, అతనిలో తుఫానును లేవదీయదా? అతనిలో మానవత్వానిదే జయం!

"అమ్మా! మీ వాడికి సహాయం చేస్తాను. ఈ వేళ భోజనం మీరు ఇక్కడే చేయాలి. మరొకటి, మీ వాడిని ఇక్కడకు ఒకసారి పంపించాలి."

ఆమె కళ్ళు మిలమిల మెరిశాయి. అతని చేతులు రెండూ పుచ్చుకొంది. "నువ్వెంత మంచివాడివి బాబూ! భోజనం మరొకమాటు చేస్తాను. అక్కడవాడు జ్వరంతో ఉంటే అన్నం ఎలా తినగలను చెప్పు? వాడిని తప్పక తీసుకువస్తాను. నా కోరిక నెరవేర్చావు. నే నెలా ఋణం తీర్చుకోనేది? మళ్ళీ కలుసుకుంటాను. అమ్మాయి వెళ్ళివస్తాను."

గోపాలుడు ఆమెను రైలు ఎక్కించి తిరిగి వచ్చాడు.

ఆమె పంతొ పంగా, వేగంగా యింటికి చేరుకొంది. కామేశం ఆత్రుతగా వీధివంకే చూస్తూపడుకొన్నాడు. ఆమె వెళ్ళి, అతని తల నిమురుతూ, "వెళ్ళి వచ్చాను నాన్నా! పని అయింది నువ్వు ప్యాసవుతావు." అతనికి అకాశే రోగం తీసిపారేసినటయింది!

రెండురోజులకు. ఉదయమే కామేశం, కామాక్షమ్మ ఫిరంగిపురంలో పేరిశాస్త్రి ఇంటికి వచ్చారు. కామేశం భయంగా ఇంటిలోకి వచ్చాడు. కామాక్షమ్మ నవ్వి రావడంతోటే, "నాయనా! నీ చలువవల్ల కుర్రాడు కులాసాగావున్నాడు. అమ్మాయి ఒకపూటకాదు, రెండుపూట లుంటాను." ఆమె నవ్వింది, పేరిశాస్త్రి నవ్వాడు. కామేశంకూడా పిరికిగా నవ్వాడు.

ఒంటరిగా పిలిచాడు పేరిశాస్త్రి కామేశాన్ని. భయంగా వచ్చాడు. "చూడు అబ్బాయి! అమ్మను ఇలా కష్టపెటవచ్చా? తప్పుకదూ! తప్పుపనులు పెద్దవారిని చేయమనవచ్చా? ఇలాంటి నీతిమాలినపనులు ఎప్పుడూ చేయనంటే, నిన్ను ప్యాసు చేస్తాను."

కామేశం కళ్ళనీళ్ళతో మాటఇచ్చాడు. "ఇంకెప్పుడూ చేయను మాస్టారూ!" కామేశం నమస్కరించాడు. పేరిశాస్త్రి కరిగిపోయాడు!

"ఫరవాలేదు నాయనా! నువ్వు మంచివాడివైతే, నేను కాస్త నీతిని తప్పినా ఫరవాలేదు. తల్లిని దైవంలా చూసు. బాగుపడతావు. వెళ్ళు గోపాలంతో ఆడుకో!"

పేరిశాస్త్రికి ఒక్కటే సంతృప్తి: తను నీతిని, ధర్మాన్ని తప్పినా, కామేశాన్ని మంచివాడిగా, నీతిమంతుడుగా చేయగలిగాడు. కామేశంమీద ఆ నమ్మకం ఆయనకు ఉంది. కారణం... కామేశం కళ్ళనుండి రాలిన స్వచ్ఛమైన మంచు బిందువుల్లాంటి కన్నీరు! అదే తార్కాణం! ఇప్పుడు కామేశం బుద్ధిమంతుడే గాక... నీతిమంతుడు కూడా!

పేరిశాస్త్రిని ఇంకొక విషయంలో బాధపెట్టింది కామాక్షమ్మ. వెళుతూ వెళుతూ వెండిగాసు చంటిపిల్లకు ఇచ్చింది. పేరిశాస్త్రి సహించలేదు. కోపం చేసుకున్నాడు.

"నీకు తెలియదు నాయనా! చంటిపిల్లల దగరకు, దేవునిదగరకూ ఊరికే పోరాదు. భోజనం ఎందుకు చెయమన్నావు నన్ను? ఆదరణ. అంతే. ఆ చంటిపిల... నా చంటిపిల ఎందుకు కాదూ! కామేశానికి నేను పెట్టకోనా? మీకంటె ఆప్తులెవ్వరు! మా ఊరిద్వారా వెడితే మీరు దిగకపోతే నేను సహించను. ఒప్పను!"

పేరిశాస్త్రి నవ్వుకున్నాడు. అతనిలో పూర్తిగా మార్పు కనబడింది భార్యకు. కామాక్షమ్మ ముందు, పేరిశాస్త్రి, కామేశంలా వున్నాడు మారు మాటాడలేకుండా! ఆమెకూడా అంతే. కామాక్షమ్మకు పేరిశాస్త్రికి, కామేశానికి భేదం కనబడలేదు. ఈ సంఘటన కేవలం దైవికమే అయినా కలసివచ్చిందే అనుకొంది! ★

★ డిస్మెంసాల్
కుసుమ, బహిష్టునొప్పులకు
అద్భుతముగాపనిచేయును
వివరములకు — AGENTS
R.K.BROTHERS
4/27. RAJAHMUNDRY.

